రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కీసర, జూన్ 28, ప్రభాతవార్త:**
ఫీడర్ నిర్వహణ, పీఎంఐ, చెట్ల కొమ్మల కింద ఫీడర్లపై తెగిపోవడంతో పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని కీసర ఏఈ ఎస్.మురళీకృష్ణ తెలిపారు. రాంపల్లి ఉపకేంద్రంలోని 11 కెవి రామాలయం ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రాంపల్లి గ్రామం, పాత రాంపల్లి, సాహితి హరిహర వెంట్యూట్, శుభం ఎన్‌క్లేవ్, జైభవానీకాలనీ, సాయిబాబానగర్‌కాలనీ, లక్ష్మీనగర్, విఎస్‌టి కాలనీ, అయ్యప్పనగర్, రోజ్‌గార్డెన్, నీలగిరి ఎన్‌క్లేవ్, సిరి ఎన్‌క్లేవ్, సిలికాన్ మెడోస్, ఎలిపెంట ఎన్‌క్లేవ్, ఎన్ఎస్ఆర్ లోటస్‌కౌంటీ, ఎలిఫాంట్ ఎన్‌క్లేవ్, రాంపల్లి 11 కెవి ఆర్‌టిసి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆర్‌టీసీకాలనీ, కృష్ణారెడ్డినగర్, ఎల్మోట్‌కాలనీ, శ్రీనివాస్‌నగర్‌కాలనీ, రిర్వెల్‌ఫోర్డ్‌స్కూల్, పిఎస్ఆర్‌కాలనీ, మధురనగర్, ఓయూకాలనీ, హెవెన్‌డౌన్, టిపిఎస్ పుష్ప, ప్రజాసాయిగార్డెన్‌లలో కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

### సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ జైన్

**వికారాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ను వెంటవెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 185 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల ను కలెక్టర్‌కు విన్నవిస్తూ భూ సమస్యలు, పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదులు సమర్పించారు.

ప్రజా ఫిర్యాదుల ను సంబంధిత అధికారులు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలనజరుపుతూ, సమస్యల ను పరిష్కరించాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టినచర్యల ను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్‌డిఓ వాసుచంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ పాల్గొన్నారు.

## దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

### -అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

### నప్రజావాణికి 73 ఫిర్యాదులు

**రంగారెడ్డిఅర్బన్, జూన్ 30, ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అలసత్వం వహించకుండా వెంటనే ఎప్పటికప్పుడు వాటికి పరిష్కరం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారానికై ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ -32, ఇతర శాఖలకు-41, మొత్తం73దరఖస్తులు అందాయన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండలతహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### పిఎసిఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త



**కొడంగల్ జూన్ 30ప్రభాతవార్త**
పచ్చదనం, పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పీఏసీస్ అధ్యక్షులు కట్కం శివకమార్‌గుప్త అన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా ఏక్‌పెడ్ మా కీ నామ్ కార్యక్రమం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లీ..హస్నాబాద్(కొడంగల్) సంఘం కార్యాలయ ఆవరణలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ మొక్కలు నాటడడం వల్ల అవి పెరిగి చెట్లుగా మారి సకాలంలో వర్షలు సమృద్ధిగా కురుస్తాయని, ఇందుకుగాను ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, సంఘం సీనియర్ ఇన్స్పెక్టర్ రాంచందర్‌రావు, ఎండీసీసీబీ కొడంగల్ బ్రాంచ్ మేనేజర్ ప్రభాకర్, సూపర్‌వైజర్‌రాములులతోపాటుస్థానిక ప్రజాప్రతినిధులు శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, సురేష్, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన



**కీసర, జూన్ 30, ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని సీఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని అహ్మద్‌గూడ విఎంఆర్ గ్రామర్ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు, ఏఇతర దేశాలకు కూడా వెళ్లే అవకాశం ఉండదని జీవితం అంధకారంలోకి వెళ్తుందన్నారు. విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ కూడా నిర్వహించామని విద్యార్థులు, యువత తమ పరిసరాల్లో ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి వినియోగించినా, విక్రయించినా తరలించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్ఐ కె.లక్ష్మణ్, విఎంఆర్ స్కూల్ కరస్పాండెంట్ మల్లిఖార్జున్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుజాత, నేషనల్ బంజారా మిషన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణనాయక్, జిల్లా అధ్యక్షులు రవికాంత్‌రాథోడ్, మురళీనాయక్, మల్లేశ , హరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బస్సును నడపాలని డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు వినతి పత్రం



**పూడూరు, జూన్ 30, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోనికడ్మూరుగ్రామానికి ఆర్టీసీ బస్సును నడుపాలని కోరుతూ సోమవారం రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ ఆర్టీసి డిపో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్‌ను కలిసి గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం పరిధిలోని కడ్మూరు, మిట్టకంకల్‌తోపాటు, రంగారెడ్డిజిల్లా పరిధిలోని తిర్మలాపూర్, రేగడి దోస్వాడ, మక్తాగూడ, ఎంకమ్మగూడ, తిమ్మారెడ్డిగూడ, తాళ్లపల్లి తదితర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఉంటుందని వివరించారు. గత 70రోజులుగా ఈ గ్రామాలకు బస్సులు నడవక పోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఈ గ్రామాలగుండా ఆర్టీసీ బస్సులు నడవక పోవడంతో ఈ గ్రామాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించగా, స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం జూలై నెల మొదటిరోజునుండి బస్సులు నడుపుతామని వివరించనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సురేష్, నాయకులు నర్సింహాచారి, వెంకట్‌స్వామిగౌడ్, పి. మల్లయ్య, బాలకిష్టయ్య, వెంకట్, చుక్కయ్య, నర్సింలు, శంకర్, శేఖర్, రమేష్, కిష్టయ్య, పైలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త :** బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జులై మాసంలో నిర్వహించే ప్రత్యేక ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అక్రమ రవాణాకు గురవుతున్న, తప్పిపోయిన పిల్లల ను గుర్తించే దిశగా సంబంధిత శాఖల అధికారులు అందరూ భాగస్వాములై పనిచేయాలన్నారు. బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి బాలకార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. బాలల పరిరక్షణ, సర్వతో ముఖాభివృద్ధికి అధికారులు తమ తోడ్పాటు అదించాలని కలెక్టర్ తెలిపారు. తప్పిపోయిన పిల్లందరినీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా ఉపాధి అవకాశాల నిమిత్తం వృత్తి కోర్సులలో శిక్షణకై సన్నద్ధుల ను చేయాలని కలెక్టర్ సూచించారు. మతిస్థిమితం లోపం ఉన్న వారిని పునరావాస కేంద్రాలలో ఆశ్రయం కల్పించి మానసిక వైద్యుల ద్వారా పరీక్షల ను నిర్వహించి వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు. బాల బాలికల ను ప నుల్లో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమనే విషయాన్ని యాజమా నులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డిడబ్లుఓ కృష్ణవేణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వెంకటేశం, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వాల్యా నాయక్, అడిషనల్ ఎస్పీ (డిటిసి) మురళీధర్, డిసిపిఓ శ్రీకాంత్, బాలల పరిరక్షణ, చైల్డ్ లైన్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు.

# గిరిజన తండాకు రూ.2 కోట్లతో రోడ్డు, వంతెన

### తీరనున్న పటేల్ 'చింత'
### గిరిజన తండాకు రూ.2 కోట్లతో రోడ్డు, వంతెన
### వీడనున్న ఎనిమిది దశాబ్దాల గ్రహణం
### ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపించిన గిరిజనులు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్ధాలు గడిచినా ఆ తండాకు రోడ్డు లేదు, వంతెన లేదు. ఫలితంగా వర్షాకాలం వస్తే ఇల్లు విడిచి బయటకు రాలేని పరిస్థితి. వాగు దాటాలంటే తాళ్ల సహాయం తప్పనిసరి. బడికి వెళ్లాలంటే గగనమే మరీ. అలాంటి గిరిజన తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యపై 'వార్త' దినపత్రిక గడచిన 25 ఏండ్లుగా అనేక మానవీయ కథనాలు ప్రచురించింది. కానీ ప్రభుత్వాలు పట్టించుకోలేదు.. పాలకులు చలించలేదు. 2023లో ఎన్నికల ప్రచారం తనదృష్టికివచ్చిన ఈ సమస్యపై శాసనసభ్యుడు బయ్యని మనోహర్‌రెడ్డి స్పందించారు.

రూ.2 కోట్ల వ్యయంతో రోడ్డు, వంతెన నిర్మాణానికి నిధులు తెచ్చారు. సోమవారం ఆయన చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన కూడా చేశారు. దాంతో ఆ గిరిజనుల కళ్లల్లో ఆనందం వెల్లవిరిసింది. ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపించి తమ అభిమానం చాటుకున్నారు. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని యాలాల మండలం జుంటుపల్లి గ్రామానికి చేరువలో ఉన్న పటేల్ చింత తండాకు రోడ్డు, వంతెన మంజూరు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గానికి, తాండూరు అసెంబ్లీ నియోజకవర్గానికి మధ్యలో పటేల్ చింత తండా ఉంది. ఒకప్పుడు దట్టమైన అటవీ ప్రాంతం ఉండేదని చెబుతున్నారు. ఇప్పుడు కూడా తండా చుట్టూ అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. దశాబ్ధాల కాలంగా 20 కుటుంబాలు అదే తండాలోనివాసం ఉంటున్నాయి. ప్రస్తుతజనాభా వందకు మించిపోయింది. రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారికి సరిపడా వ్యవసాయ భూములు కూడా లేక దుర్భర జీవనం కొనసాగిస్తున్నారు.



ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపిస్తున్న గిరిజనులు

అటవీ సంపదపై అనేక ఆంక్షలు విధించడంతో ఉపాధి కూడా కరువైంది. తాండూరుకు, కొడంగల్‌కు గిరిజనులు రావాలంటే అనేక ప్రయాసలకు గురవుతున్నారు. జుంటుపల్లి మధ్యతరహా ప్రాజెక్టు వచ్చే వాగును దాటి వారు ఎక్కడికైనా వెళ్లాల్సి ఉంటుంది. వర్షాకాలంలో వరద ఉధృతంగా ఉంటుంది. దానివల్ల రోజుల తరబడి తండాకే పరిమిత మవుతారు. అత్యవసర పరిస్థితిలో తాళ్ల సహాయంతో వాగు దాటడం అటవాటుగా మార్చుకున్నారు. తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యపై 2001లో 'వార్త' బృందం పటేల్ చింత తండాను సందర్శించి వరస కథనాలు వెలువరించింది.

అప్పట్లో చంద్రబాబు సర్కార్ ఈ సమస్యపై పెద్దగా స్పందించలేదు. 2004లో వైయస్ రాజశేఖరరెడ్డి పటేల్ చింత తండా గిరిజనుల సమస్యపై స్పందించారు. మలి విడత ప్రభుత్వం ఏర్పడగానే తండాకు నిధులు వస్తాయని భావించినా వైయస్ మరణంతో వారి గోడు ఎవరికీ పట్టలేకపోయింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా పలు తండాకు న్యాయం చేయలేకపోయారు. ప్రస్తుత ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రూపంలో తండాకు మంచిరోజులు వస్తున్నాయని గిరిజనులు సంతోషం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేసోదరుడుబుయ్యని శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి ఈ సమస్యరావడంతో నిధుల కోసం ప్రయత్నించి సఫలీకృతుడైనారు. గిరిజనుల ఘోషను ఆయన ఎమ్మెల్యే ముందు ఆవిష్కరించడంతో నిధులు మంజూరు చేశారు. మరో ఏడాదిలోపు రోడ్డు, వంతెన పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. సమీప భవిష్యత్‌లోనే గిరిజనులు ఫలాలు అందుకోనున్నారని అన్నారు.

# మూడో నేత్రమే సరైన రక్షణ : ఎస్‌పి నారాయణరెడ్డి







**నవాబుపేట జూన్30, ప్రభాతవార్త :** నేరాల అదుపుకోసం అనునిత్యం పర్యావేక్షించే మూడో నేత్రం సీసీ కెమెరాల ఏర్పాటు అన్ని విధాలుగా సరైనా రక్షణగా పనిచేస్తాయని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ ఠాణాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక పోలీసులు గౌరవ వందనంతో స్వాగతించారు.

అనంతరం ఆయన ప్రతి రికార్డును క్షుణంగా పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించినందుకు గాను సిబ్బందిని అభినంధించారు. ఈ నేపథ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక పోలీసుల పనితీరు సంతృప్తికరంగా ఉందని కితాబునిచ్చారు. సిబ్బందిపై ఏలాంటి ఫిర్యాదు లేకపోవడం అభినందనీయమని అన్నారు. సాంకేతిక పరమైనా ప్రగతిలో భాగంగా అమలునోకి వచ్చిన మూడో నేత్రంగా చెబుకుంటున్న సీసీ కెమెరాల నిఘా అనివార్యమని అన్నారు. వీటి సహాయం అన్నికోణాల్లో ఉపయోగపడుతున్నదని ఈ నేపథ్యంలో ప్రతి ఇంటికి, ప్రజా క్షేత్రాల వద్ద వీటి అవసరం ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు. ప్రజలు వాటి ఉపయోగాన్ని పరిగణలోకి తీసుకుని విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన చూచించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని వాటి నివాణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన చెప్పారు. రోడ్డు ప్రమాధాలు తరుచుగా జరిగే వద్ద తగిన హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రమాదాలు చోటుచేసుకునే స్థలాలను ప్రమాద స్థలాలుగా పరిగణించి తగిన జాగ్రతలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాణాలు పాటించి రాకపోకలు సాగించాలని చెప్పారు. మండలంలో ఏలాంటి అవాంచనీయ సంఘనల చోటుచేసుకోకుండా పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందికి సూచనలు చేస్తున్నట్లు చెప్పారు. అక్రమ మైనింగ్, చౌకధరల దుకాణాల బియ్యం అక్రమ రవాణా, మత్తు పదార్థాల వాడకంపై పోలీసులు ఏప్పటికప్పుడు సమయాత్తం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఖరీఫ్ సిజన్‌లో భూవివాదాలు సహజమని ఈ సమస్యలు రెవెన్యూ అధికారులను సంప్రధించి పరిస్కారం చేపుకోవాలని అన్నారు. సమస్యను భూతద్ధంలో చూడకుండా సామరస్యంగా పరిస్కారం చేసుకోవాలని చూచించారు. గొడలవలకు పాల్పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలోడిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ వెంకటేశ్, ఎస్ఐ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఘట్‌కేసర్, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలసి ఆయన కొబ్బరికాయలు కొట్టి పలు చోట్ల ఇందిరమ్మ ఇళ్ల పనులను ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారిగా అమలు చేస్తూ నిరుపేదలకు అండగా ఉన్నారని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. ఇళ్లు లేని పేదలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నారని లబ్ధిదారులు సకాలంలో నిర్మించి కొని లబ్ది పొందాలని ఆయన సూచించారు. నాయకులు ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించి లబ్ధిదారులకు, అధికారులకు మధ్య సంధాన కర్తగా ఉండి సేవలు అందించాలన్నారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు ఆయనను శాలువాలతో సన్మానించారు. కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్, హౌసింగ్ ఏఈ అల్లాజీ, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కీసరగుట్ట డైరక్టర్లు సామల అమరేందర్, సగ్గ అనిత, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ డైరక్టర్లు గాయరు విశ్వనాథం, బొక్క ప్రభాకర్‌రెడ్డి, జవాజి సత్తయ్య, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు బింగి యుగంధర్‌గౌడ్, మెట్టు రమేశ్, ఏర్పుల వెంకటేశ్, కంచర్ల వెంకట్‌రెడ్డి, విబి.వెంకటనారాయణ, కొరుబోతు నాగరాజు, సల్లూరి నర్సింగ్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కవాడి మాధవరెడ్డి, బింగి రాజేంధర్‌గౌడ్, మెట్టు నర్సింహ్మ, ఓంప్రకాష్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మోత్కుపల్లిశ్రీనివాస్, ఎం.ఎ.ఫారూఖ్, ముద ం మల్లేశ్‌యాదవ్, సల్మాన్‌ఖాన్, నార్ల మల్లేశ్‌యాదవ్, తోటకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 4న ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలి

### చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పిలుపు



**చేవెళ్ల, జూన్ 30, ప్రభాతవార్త:**
జై బాపు..జై..భీం..జై సంవిదాన్ కార్యక్రమలో భాగంగా జూలై 4వ తేదిన నగరంలోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలేయాదయ్య పిలుపునిచ్చారు. సోమవారం చేవెళ్ల ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు పాటు ప. గ్రామస్థాయిలోపార్టీని బలోపేతనంగా చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెల్లాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతుందని, ప్రభుత్వపథకాలు లబ్దిదారుకలుచేరేవిధంగా చూడా లన్నారు. కాంగ్రెస్‌పార్టీ నిర్వహిస్తున్న సభకు పెద్దఎత్తున కార్యకర్తలు నాయకులు హజరు కావాలన్నారు. పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లుపాండు, జెఎల్ఆర్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్లసహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాలసహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి, మాజీఎంపిసిటిలు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, గుండాల రాములు, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, ముదసూదన్ గుప్తా, జాంగీర్, వెంకటేశం గుప్తా, శంకర్, మోహన్‌రెడ్డి, పడాల ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, భీమయ్య, కేసారం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకుడు సోలీపురం బల్వంత్‌రెడ్డి, మర్పల్లి క్రిష్టారెడ్డి, ఆగిరెడ్డి, రాంచంద్రయ్య, మల్కాపూర్ గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గిరిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ మల్లేష్ యాదవ్, పాల్గొన్నారు.

## కాచిగూడ ఆర్టీసి డిపోలో లాలయ్యగౌడ్‌కు సన్మానం



పదవి విరమణ పొందిన లాలయ్యగౌడ్‌ను అభినందిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 30 ప్రభాతవార్త**

కాచిగూడ ఆర్టీసి డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహించిన తండు లాలయ్యగౌడ్ సోమవారం పదవి విరమణ చేశారు. 1978 నుండి మొదటగా మేడ్చల్ డ్రైవర్గా బాధ్యతలు స్వీకరించి తరంతరం బర్కత్‌పుర, కాచిగూడ టిఎస్ఆర్టీసి డ్రైవర్‌గా పదవి విరమణ చేసిన తండా లాలయ్య గౌడ్ గారి పదవి పదవి విరమణ వేడుకలు కాచిగూడ ఆర్టీసి డిపోలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ టీపీసీసీ నాయకులు గంగాని రమేష్ రత్నానగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎం బి కిషోర్ కుమార్ పింజరి నర్సింగ్ రావు హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షులు బి పోచాల్ ఏం సతీష్ చంద్ర గౌడ్ సన్నీ పాతకోటి మహేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెపి ముసలికృష్ణ,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింగాగౌడ్, బుచ్చిరెడ్డి, తండు నవీన్ గౌడ్ నరేష్ గౌడ్ పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు బొకేలతో సన్మానించారు.

## స్వయం ఉపాధి కింద రుణాలు పొందవచ్చు



టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ బిస్వా

**గన్‌ఫౌండ్రి, జూన్ 30(ప్రభాతవార్త):** టైలరింగ్ ద్వారా శిక్షణ పొంది న యువతలు స్వయం ఉపాధి రంగంలోరాణించడానికి ఆస్కారం ఎంతైనా ఉందని గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్‌బిస్వా అన్నారు.రిలయన్స్ ఫౌండేషన్ డెవలప్‌మెంట్ జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో చౌరస్తా కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ కోర్సు కేంద్రాన్ని గన్‌ఫౌండ్రి డివిజ న్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలు విద్యాతోపాటు స్వయం ఉపాధి రంగంలో కూడా రాణించాల్సిన అవసరం ఎంతై నా ఉందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి దళిత మోర్చ రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఓం ప్రకాష్‌బిస్వా, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, విజయ్ సింగ్,కోశ్,కావ్య,రేఖ,విమల, మౌనిక,కళ్యాణి,బబిత, మాలకొండ య్య,పిఓ ట్రైనింగ్ టివర్ అరుణ,బస్తీ వాసులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన ఎస్.వి.నగర్ ప్రతినిధులు



తహసిల్దార్‌ను సన్మానించిన ఎస్.వి.నగర్ బస్తీ సంఘం ప్రతినిధులు

**అఫ్జల్‌గంజ్,జూన్ 30ప్రభాతవార్త:**

ప్రభుత్వం తరపున మంజూరై సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందచేస్తామని బహదూర్‌పురా మండలం తహసిల్దార్‌గా కె. బాల శంకర్ అన్నారు.స్వామి వివేకనందనగర్ హరిజన బస్తీ సంఘం అధ్యక్షులు ఎం.పి సదానంద్,తన ప్రతినిధులతో వెళ్లి మర్యాదపూర్వకంగా బహుదూర్‌పురా మండలం తహసిల్దార్ బాలశంకర్ ను కలిసి శాలువ కప్పి సన్మానించారు.కార్యక్రమంలో ఎస్.వి ప్రతినిధులు మాగి ప్రభాకర్,పుట్టపాక మహేందర్,గాజర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాబలిపురం ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు



మహాబలిపురం ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 30, ప్రభాతవార్త**

ఎనిమిదవ శతాబ్దపు వినూత్న శైలి నిర్మాణంతో ప్రసిద్ధిగాంచిన మహాబలిపురం ఆలయాన్ని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు సందర్శించారు. ఆలయ నిర్మాణ కళను కృష్ణారావు ప్రశంసించి ఈ తరహా చారిత్రక కట్టడాలు భావితరాలకు గర్వకారణమని పేర్కొన్నారు.

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం...

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 30, ప్రభాతవార్త**

డి.వి.జి ట్రస్ట్ ద్వారా అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధురాలికి అంత్యక్రియలకు ఆర్థికసాయం చేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో నివసించే భారతమ్మ (54) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మజర్, వరలక్ష్మి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించటం హేయమైన చర్య

**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**

**ముషీరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** నిన్నటి వరకు జీహెచ్ఎంసీ ఆవరణలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించటం హేయమైన చర్య అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అంబేద్కర్ విగ్రహం తొలగించటం అంటే అది మొత్తం యావత్ భారతీయ జాతినే అవమానించినట్లని ధ్వజమెత్తారు. రాజ్యాంగ నిర్మాతకు తగిన గౌరవం ఇవ్వకుండా ఆయన విగ్రహాన్ని తరలించటాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తక్షణమే అంబేద్కర్ విగ్రహాన్ని గతంలో ఉన్న స్థానంలోనే ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు.

**రైతులకు ఇవ్వవలసిన బకాయిలు తక్షణమే విడుదల చేయాలి:**

రైతులకు ప్రభుత్వం ఇవ్వవలసిన బకాయిలు తక్షణమే ఇవ్వాలని సాయిబాబా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే రైతు భరోసా డబ్బులు చాలా మంది రైతులకు ఇప్పటికీ జమ కాలేదన్నారు. సన్నబియ్యం అమ్మిన రైతులకు బోనస్ చెల్లింపులలో జాప్యం చేయటం తగదన్నారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 1,799 కోట్ల బోనస్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు వంటి పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం మాత్రమే అమలుచేస్తున్నారని, ప్రజలు అంటే కాంగ్రెస్ కార్యకర్తలేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు నిజమైన, అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బిసిల ద్రోహి బిజెపి : బిసి సంఘాలు

**హైదరాబాద్, జూన్ 30 ప్రభాతవార్త**

బీసీల ద్రోహి బీజేపీ పార్టీ అని బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా సి. రామచంద్రరావును ప్రకటించడం పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు బీసీ సంఘాలు స్పష్టం చేశాయి. సోమవారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటి రాష్ట్ర కార్యాలయంలో బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బాలగౌని బాలరాజ్ గౌడ్, గౌడ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, బీసీ సమైక్య అధ్యక్షులు ఎస్.దుర్గయ్య గౌడ్‌లు మాట్లాడుతూ బీజేపీ పార్టీలో మేజార్టీ ప్రజలైన బీసీలను అవమానించి ఓసీలకు అధ్యక్షపార్టీని కట్టబెట్టిందని విమర్శించారు. ఇదేనా బీసీలకు ఇచ్చే గౌరవం, బీసీల పట్ల బీజేపీ చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తే సహించబోమని వారు హెచ్చరించారు. ఓట్లు మావి, సీట్లు మీవా అని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిన ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల సమయంలో బీసీ అయిన బండి సంజయ్‌ను తొలగించి కిషన్‌రెడ్డికి అప్పగించారని ఆరోపించారు. నలుగురు పార్లమెంట్ సభ్యులు ఉన్నప్పటికి వారేవరికి కనీసం అవకాశం ఇవ్వలేదని నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ ను సైతం నామినేషన్ వేయాడానికి అవకాశం ఇవ్వలేదని వారు విమర్శించారు. బీసీలకు ద్రోహం చేస్తే బీజేపీ పుట్టగతులు వుండవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బెరు శేఖర్, నాగేశ్వర్ గౌడ్, బడేసాఫ్, బాలగౌని వెంకటేష్ గౌడ్, పోతగాని ఐలన్నాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లిలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘాల ప్రతినిధులు బాలగౌని బాలరాజ్ గౌడ్,అయిలి వెంకన్నగౌడ్ తదితరులు

# రగ్బీ ప్రీమియర్ లీగ్‌లో హైదరాబాద్ హీరోస్‌కు తృతీయ స్థానం

**-జావేద్ హుస్సేన్‌కు ఇండియన్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు**

**హైదరాబాద్, జూన్ 30,ప్రభాతవార్త:**

జీఎంఆర్ రగ్బీ ప్రీమియర్ లీగ్ (ఆర్పీఎల్) తొలి సీజన్‌లో మాన్యుయెల్ మోరెనో నాయకత్వంలోని హైదరాబాద్ హీరోస్ మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. బెంగళూరు బ్రేవ్‌హార్ట్స్‌తో జరిగిన వర్గీకరణ పోరులో 17-12 తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా బరిలో నిలిచిన హీరోస్ జట్టు అందుకు తగ్గట్టుగా ఆడింది. గాయాల కారణంగా జావేద్ హుస్సేన్, టెరియో తమాని, లౌతారో బజన్ వెలెజ్ వంటి కీలక ఆటగాళ్ల సేవలు లేకుండానే ఈ పోరులో స్థిరంగా ఆడి బ్రేవ్‌హార్ట్స్‌ను ఓడించింది. కెప్టెన్ మోరెనో, జోజి నసోవా, కెవిన్ వెకేశా, భూపిందర్ సింగ్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈసందర్భంగా హైదరాబాద్ హీరోస్ కెప్టెన్ మాన్యుయెల్ మోరెనో మాట్లాడుతూ "ఇది నిజంగా అద్భుతమైన సీజన్. హైదరాబాద్ హీరోస్‌కు ప్రాతినిధ్యం వహించడం, నా జట్టుతో కలిసి ఆడటం చాలా ఆనందంగా ఉంది. మేం సీజన్ అంతా అద్భుతంగా ఆడినప్పటికీ, కోరుకున్న ఫలితం రాలేదు. కానీ, మైదానంలో వంద శాతం కృషి చేసిన ఆటగాళ్లందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వచ్చే సీజన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. హైదరాబాద్ హీరోస్ మరింత బలంగా తిరిగి వస్తుంది" పేర్కొన్నాడు

**జావేద్ హుస్సేన్‌కు ఇండియన్ ప్లేయర్ ఆఫ్‌ది సీజన్ అవార్డు..**

టోర్నమెంట్‌లో అత్యుత్తమ భారతీయ ఆటగాడిగా నిలిచిన జావేద్ హుస్సేన్ హైదరాబాద్ హీరోస్ విజయానికి కీలకమయ్యాడు. ఈ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగ్‌లో భాగమయ్యే అవకాశం లభించినందుకు, నేను ఇంతకాలం కష్టపడినదంతా చూపించే అవకాశం లభించినందుకు చాలా కృతజ్ఞుడను. నా సామర్థ్యాలపై నమ్మకం ఉంచిన నా కోచ్‌కి, నా సహచరులకు ధన్యవాదాలు, ఇది నా ప్రదర్శనకు చాలా సహాయపడింది. ఈ సీజన్ నుంచి మేం చాలా నేర్చుకున్నాం. వచ్చే సీజన్ కోసం ఉత్సాహంగా ఉన్నాం" అని జావేద్ హుస్సేన్ అన్నాడు. ఈలీగ్‌లో అన్ని ఇతర జట్లను కనీసం ఒక్కసా రైనా ఓడించిన ఏకైక జట్టుగా హైదరాబాద్ హీరోస్ నిలిచింది.

# నేవీ యూత్ స్పోర్ట్స్‌కు ముగ్గురు హైదరాబాద్ సెయిలర్లు ఎంపిక

**హైదరాబాద్,జూన్ 30,ప్రభాతవార్త:**

చిన్ననాటి విషాదాలను, పేదరికాన్ని జయించి సెయిలింగ్‌లో అద్భుత ప్రతిభను కనబరిచిన ముగ్గురు తెలుగు యువకులు నవీన్, సాత్విక్ ధోకి, రిజ్వాన్ మహమ్మద్ భారత నౌకాదళంలో చేరనున్నారు. గోవాలోని నేవీ యూత్ స్పోర్ట్స్ కంపెనీ (ఎంవైఎస్సీ)కి ఎంపికయ్యారు. 13 సంవత్సరాల నవీన్ ప్రకాశం జిల్లాలోని లక్ష్మప్ప గ్రామానికి చెందినవాడు. ఆరేళ్ల వయసులో తల్లిదండ్రులను కోల్పోయి, తప్పిపోయి సికింద్రాబాద్ రైల్వే పోలీసులు, ఆపై చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా తార హోమ్ అనే అనాథ శరణాలయానికి చేరుకున్నాడు.సాత్విక్ కు 14 సంవత్సరాలు. వరంగల్ జిల్లాలోని ఎర్రవల్లి గ్రామం నుంచి వలస వచ్చిన కుటుంబానికి చెందినవాడు. అతని తండ్రి హైదరాబాద్ మోండా మార్కెట్‌లో కూలీగా, తల్లి ఓ ఇంటి పనిమనిషిగా కుటుంబాన్ని పోషిస్తున్నారు.15 ఏళ్ల రిజ్వాన్ మహమ్మద్ ప్రస్తుతం దేశంలోనే నెం.1 సెయిలర్‌గా ఉన్నాడు. హైదరాబాద్‌లోని పాట్టిగడ ప్రాంతంలో ఒక చిన్న గుడిసెలో నివసించే రిజ్వాన్ ఏడేళ్ల వయసులో తండ్రిని కోల్పోయాడు. అతని తల్లి యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్‌లో వంట మనిషిగా పనిచేస్తుంది.ఈ ముగ్గురు యువకుల ప్రస్థానంలో యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (వైసీహెచ్) కీలక పాత్ర పోషించింది రిజ్వాన్ మహమ్మద్ అయితే స్థిరంగా పతకాలను సాధిస్తూ, అంతర్జాతీయ పోటీలలో దేశానికి ప్రాతినిధ్యం వహించాడు. ఈ యువకుల అసాధారణ ప్రతిభ, క్రీడా స్ఫూర్తిని గుర్తించిన నేవీ యూత్ స్పోర్ట్స్ కంపెనీ, వారిని తమ జట్టులోకి ఎంపిక చేసుకుంది.



ఎంపికైన సెయిలర్లు నవీన్, సాత్విక్‌ధోని, రిజ్వాన్

# ఇష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు

**- మణికొండ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్**

**నార్సింగి, జూన్ 30 ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టేషనరీ ఐటమ్స్‌తో పాటు నోటు పుస్తకాలను తన సొంత డబ్బులతో కొని పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ చదువు ఒక్కటే మనలను ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానాలకు చేరుస్తుందన్నారు. పుట్టుకతో అందరికి సమాన తెలివి తేటలు ఉంటాయని, మనం పెరిగే వాతావరణంను బట్టి తేడాలు వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రస్తుతం నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులు ఉండడం వలన ఇటీవల పదో తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల్లో 95.శాతానికి పైగా ఉత్తీర్ణతను సాధించారన్నారు. ఆంగ్ల మాధ్యమంలో కూడా చదువులు ప్రారంభించడంతో గణనీయంగా సర్కారు బడుల్లో విద్యార్థుల శాతం పెరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చదువుకు తొలి ప్రాధాన్యతనిస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, నాయకులు కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, నేతలు అహ్మద్ షాఖాన్, మల్లేష్, ప్రభావతి, సావిత్రి, శ్రీకాంత్‌రెడ్డి, నాగురాజు, కోటేశ్వర్, మహేందర్, ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పుప్పాలగూడలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్.

# నేటి నుండి కొలకలూరి ఇనాక్ సాహితీ వారోత్సవాలు

**హైదరాబాద్, జూన్ 30 ప్రభాతవార్త :** పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ వారోత్సవాలు మంగళవారం నుండి ఈ నెల 7వ తేదీ వరకు జరగనున్నాయి. చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయగానసభలో జరిగే ఈ సాహితీ వారోత్సవాల్లో ప్రతిరోజూ శ్రీత్యాగరాయగానసభ అధ్యక్షుడు వి.ఎస్.జనార్థన్‌మూర్తి అధ్యక్షత వహించనున్నారు. ఒకటవ తేదీన జరిగే కార్యక్రమానికి శాసనమండలి బీఆర్ఎస్ పక్షనాయకుడు సిరికొండ మధుసూదనాచారి ముఖ్యఅథిగా,ఆచార్య కొలకలూరి మధుజ్యోతి,ఆచార్య సూర్యా ధనంజయ, గుండవపు గీతాదేవి, మల్లాది ఉష, వివిఎస్. జనార్థన్‌మూర్తి అతిథులుగా పాల్గొంటారని, ఈ సందర్భంగా 'ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్య సృష్టి-దృష్టి' గ్రంథం ఆవిష్కరణ జరుగుతుంది. 2వ తేదీన గ్రంథాల పరిషత్ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్ ముఖ్యఅథిగా అతిథులుగా డాక్టర్ కల్లూరి ఆనందరావు,డాక్టర్ నందిరాజు కళ్యాణి, టి.చక్రపాణి, సంయుక్త అతిథులుగా పాల్గొంటారని,ఈ సందర్భంగా 'ఆలోకనమ్-సాహిత్య విమర్శ' గ్రంథం ఆవిష్కరణ జరుగుతుంది. 3వ తేదీన జాయింట్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా, డాక్టర్ అరుణ గంధం,డాక్టర్ కోయి కోటేశ్వరరావు, ముద్దాళి రఘురాం, రేణుకా ప్రభాకర్‌లు అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా 'కొలకలూరి ఇనాక్ సాహిత్యం-బహుముఖ తత్త్వం'గ్రంథం ఆవిష్కరణ జరుగుతుంది.4న జరిగే కార్యక్రమానికి పూర్వ న్యాయమూర్తి కాశీ విశ్వేశ్వరరావు అతిథిగా, ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు,తేజస్విని, బండి శ్రీనివాస్‌లు అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా 'ఆచార్య కొలకలూరి సాహిత్యంలోకి' గ్రంథం ఆవిష్కరణ జరుగుతుంది. 5న జరిగే కార్యక్రమానికి సాహిత్య అకాడమి పూర్వ చైర్మన్ డాక్టర్ నందిని సిదారెడ్డి ముఖ్యఅతిథిగా, డాక్టర్ ఎ.రవీంద్రబాబు, సగలి సుధారాణి, శంకర్ నారాయణ,మల్లాది భావన అతిథుగా పాల్గొంటారని, అదే రోజు వేదికపై 'ఆచార్య కొలకలూరి ఇనాక్ రంధి నవల-అవలోకన' గ్రంథం ఆవిష్కరణ జరుగుతుంది. 6న జరిగే కార్యక్రమానికి జిఎస్‌టీ అడిషనల్ కమీషనర్ దాసరి బాలియ ముఖ్యఅతిథిగా, ఆచార్య కాత్యాయనీ విద్మహే, ఆచార్య కాసిం, ఆచార్య వంగరి త్రివేణి, తులసిలు అతిథులుగా పాల్గొంటారని, 'కొలకలూరి ఇనాక్ సాహిత్య దృక్పథం' గ్రంథం ఆవిష్నకరణ జరుగుతుంది.7వ తేదీన జరిగే సాహితీ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి ముఖ్యఅతిథిగా, అతిథులుగా ఆచార్య జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి, ఆచార్య వెలుదండ నిత్యానందరావు,డాక్టర్ ప్రభాకర్, జ్వాలాముఖి పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా 'ఆచార్య కొలకలూరి ఇనాక్ నాటకం తిరుప్పాళ్ ఆళ్వార్ జీవిత చరిత్ర' గ్రంథం ఆవిష్కరణ జరుగుతుంది.

## బైక్ డిక్కీలో రూ.6.50 లక్షల నగదు చోరీ

**మలక్ పేట, జూన్ 30, ప్రభాతవార్త :** గుర్తు తెలియని వ్యక్తులు స్కూటర్ డిక్కీలో నుంచి రూ.6.50 లక్షల నగదు ను అపహరించుకుపోయిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో జరిగింది. చాదర్‌ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి కథనం ప్రకారం .. మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో షేక్ కుద్దూస్ అనే వ్యక్తి ఉల్లిగడ్డల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం వ్యాపార లావాదేవీలకు సంబంధించిన డబ్బులు రూ.6.5 లక్షలను తన స్కూటర్ (టీజీ 12, సి 4070 బర్గ్ మన్ స్కూటర్) డిక్కీలో పెట్టి స్కూటర్ ను తన షాప్ ముందు పార్క్ చేసి లోనికి వెళ్ళాడు. కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి చూడగా స్కూటర్ డిక్కీలో దాచిన డబ్బులు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు చాదర్ ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దొంగను పట్టుకునేందుకు సి సి ఫుటేజ్ లను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్నేహానికి పర్యాయపదం బాపు రమణలు : డా. మామిడి హరికృష్ణ

**రవీంద్రభారతి, జూన్ 30 ప్రభాతవార్త :** ఈ ప్రపంచంలో స్నేహానికి బంధానికి ప్రత్యేకస్థానం ఉందని, స్వార్థం, ఏదీ ఆశించని కపటంలేని బంధమని, ఆ స్నేహానికి పర్యాయపదం, స్ఫూర్తిగా నిలిచింది బాపు రమణల స్నేహబంధమని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో అక్షజ పబ్లికేషన్స్, హాస్యానందం, బాపురమణల లోగిలి (ఫేస్‌బుక్) సంయుక్త ఆధ్వర్యంలో ముళ్లపూడి వెంకటరమణ 94వ జయంతిని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. మామిడి హరికృష్ణ జిత్‌మోహన్, వింజమూరి వెంకట అప్పారావు, వేగిరాజు సుబ్బరాజు, భావరాజు పద్మిని తదితరులతో కలిసి ప్రముఖ నటుడు, రచయిత డా. తనికెళ్ల భరణి, కార్టూనిస్టు బ్నింలను ఘనంగా సత్కరించి బాపురమణల స్నేహ పురస్కారం; హాస్యానందం నిర్వహించిన హాస్యకథలు పోటీలో విజేతలకు బహుమతులు; పలువురు ప్రముఖ రచన, చిత్రకళ, కార్టూనిస్టులకు ఆత్మీయ సత్కారాలు కావించి శుభాభినందనలు తెలిపి పలు పుస్తకాలను ఆవిష్కరించి ప్రసంగించారు. బాపు రమణల చిత్రాల్లో మానవ సంబంధాలు, వ్యక్తిత్వవికాసం, తాత్వికత, కర్తవ్యం వంటి ఎన్నో అంశాలుంటాయని, వీరి చిత్రాలపై లోతైన పరిశోధన జరపాల్సిన అవసరముందని మామిడి హరికృష్ణ అభిప్రాయపడ్డారు. భారతీయ సంస్కృతి, జీవన విలువలు, తెలుగుదనం గుర్తింపుకు చేసిన కృషి అపురూపం, అనితరసాధ్యమని కొనియాడారు.సందర్భంగా పురస్కార స్వీకర్త తనికెళ్ళభరణి బాపు రమణలతో తనకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు.



బాపురమణ స్నేహపురస్కారంతో తనికెళ్ళభరణి, బ్నింలను సత్కరిస్తున్న మామిడిహరికృష్ణ, పద్మిని, సుబ్బరాజు, మోహన్ తదితర అతిథులు

## విద్యార్థుల ఆలోచనలే రేపటి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకం : కూన శ్రీశైలం గౌడ్

**పేట్ బషీరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త**

నాలుగు గోడల మధ్య ఉన్న విద్యార్థుల ఆలోచనలే రేపటి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తకాలు, ప్రింటర్ ను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ బడుల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు సహకరిస్తున్న గణేష్ అసోసియేషన్ సభ్యులను శ్రీశైలం గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపూర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శిధిలావస్థలో ఉన్న ఎంఈఓ ఆఫీస్ కోసం మంజూరైన 54 లక్షలతో భవనం పునర్నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ బడిలో అడ్మిషన్లు పెరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కోసం ప్రభుత్వ బడులలో అనేక సౌకర్యాలను సమకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూన రాఘవేందర్ గౌడ్, బుచ్చి రెడ్డి, మండల విద్యాధికారి జెమిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత కుమారి, శ్రీహరి, యాదగిరి, శివ, కృష్ణ ప్రసాద్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మాధవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కూన శ్రీశైలం గౌడ్

# సెల్ ఫోన్ షాపు గోడకు కన్నం

**-రూ.4 లక్షల విలువగల సెల్ ఫోన్ల చోరీ**

**-సంఘటనా ప్రాంతానికి సందర్శించిన పోలీసులు**

**మలక్‌పేట, జూన్ 30, ప్రభాతవార్త :**

దిల్ సుఖ్ నగర్ లోని మొబైల్ ఫోన్ల షోరూం గోడకు కన్నం పెట్టి లోనికి ప్రవేశించిన గుర్తు తెలియని దొంగ, సుమారు రూ.4 లక్షల విలువైన మొబైల్ ఫోన్లను, ఇతర గ్యాడ్జెట్ లను దొంగిలించుకుపోయిన సంఘటన మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని దిల్ సుఖ్ నగర్ లో చోటు చేసుకుంది. మలక్ పేట ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్, డి ఐ జయశంకర్, షో రూమ్ మేనేజర్ సతీష్ లు తెలిపిన కథనం ప్రకారం దిల్ సుఖ్ నగర్ లోని బిగ్ సి షోరూం మేనేజర్ సతీష్ యధా ప్రకారం ఆదివారం రాత్రి వ్యాపారం ముగించుకొని 9:30 గంటలకు షాపును మూసివేసి షట్టర్ కు తాళాలు వేసి ఇంటికి వెళ్ళిపోయారు. సోమవారం ఉదయం షాపు తెరిచేందుకు వచ్చిన సిబ్బందికి షాప్ పక్కనే ఉన్న మెట్లపై ఇటుక పెల్లలు పడి ఉండడం, షాప్ గోడకు కన్నం చేసి ఉండడంతో ఆందోళన గురైన వారు షోరూమ్ మేనేజర్ సతీష్ కు సమాచారం అందించారు. లోనికి వెళ్లి చూడగా రెండు ఐఫోన్లు (ఐఫోన్ 16 మోడల్) (రూ. 1,49,800), సామ్ సంగ్ 16 5జి మూడు ఫోన్లు (రూ.60 వేలు), ఒప్పో ఎఫ్ 29 ప్రో ఒక్క ఫోను(రూ.30 వేలు), వివో ఎక్స్ 400 ప్రో (రూ .25 వేలు), ఒప్పో 29 5 ప్రో రెండు ఫోన్లు(రూ.50 వేలు), అదేవిధంగా మొబైల్ ఫోన్లకు సంబంధించిన 12 గాడ్జెట్లు (మొబైల్, చార్జర్లు, ఇయర్ ఫోన్లు, ఇతర గ్యాడ్జెట్ లు) మొత్తం సుమారు రూ. 4 లక్షల విలువైన ఫోన్లు, వాటి పరికరాలు అపహరణకు గురైనట్లు గుర్తించి మలక్ పేట పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్న మలక్ పేట ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్, డీఐ జయశంకర్, డి ఎస్ ఐ లు ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం ను రప్పించారు. క్లూస్ టీం అధికారులు వేలిముద్రలు సేకరించగా, సీసీ ఫుటేజీలో రికార్డ్ అయిన ఫోటోల ఆధారంగా నిందితుని కోసం పోలీసులు ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. షోరూం మేనేజర్ సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిఐ జయశంకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఫోన్లు దొంగిలించిన నిందితుడు చార్మినార్ వరకు వెళ్లినట్లు సి సి ఫుటేజీల ద్వారా గుర్తించామని, మరిన్ని సీసీ కెమెరాలు పరిశీలించి త్వరలో నిందితున్ని అదుపులోకి తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు. గోడకు కన్నం వేసేందుకు పలు జాగ్రత్తలు తీసుకున్న దొంషోరూం గోడను ఆనుకొనే మెట్లు, వాటికి ప్రత్యేక గ్రిల్ షటర్ ఉండడంతో లోనికి వెళ్లి షట్టర్ వేసిన నిందితుడు బయటికి కనిపించకుండా గ్రిల్ పై దుప్పటి కప్పి, ముసుగు ధరించి సుత్తే, శానంతో గోడకు కన్నం చేసి లోపలికి దూరాడు. ఫోన్లను, ఇతర సామాగ్రిని దొంగిలించి అదే కన్నం ద్వారా బయటికి వెళ్లిపోయాడు. కన్నం చేసేందుకు వాడిన సుత్తే, సానము(చిన్న గడ్డపార) ను అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. దొంగతనం చేసేందుకు తీసుకున్న జాగ్రత్తలను బట్టి ప్రొఫెషనల్ నేరస్తుడే అయి ఉంటాడని పోలీసులు పేర్కొన్నారు.

## యాంకర్ స్వేచ్ఛ కేసులో మరో ట్విస్ట్

**- తెరపైకి పూర్ణచంద్రనాయక్ భార్య స్వప్న**

**- సంతోష్‌రావు ఎవరు? ఆయన్నేనా..!**

**హైదరాబాద్,(చిక్కడపల్లి)జూన్30, ప్రభాతవార్త:** న్యూస్ ఛానల్ యాంక్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసు ఎన్నో మలుపులు తిరుగుతుంది. ఇప్పటికే రిమాండ్‌కు వెళ్తున్న క్రమంలో పూర్ణచంద్ర నాయక్ స్టేట్‌మెంట్‌లో సంతోష్‌రావు పేరు చెప్పడం, ఆమె భార్య స్వప్న తెరపైకి రావడంతో సంచలనంగా మారింది. వివాహితుడైన పూర్ణచంద్ర వెంటపడి స్వేచ్ఛను పెళ్లి చేసుకుంటానని నమ్మించడం, చేసుకోనని తెగేసి చెప్పడమే ఆత్మహత్యకు దారితీసిందనే ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. అసలు సంతోష్‌రావు ఎవరు? వీరి నడుమ ఎందుకు జోక్యం చేసుకున్నాంనేది తెలియాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తులో ఒక్కొక్క విషయం బహిర్గతమవుతుంది. సంతోష్‌రావు ఆయన్నేనా ? మరెవరైనా ఉన్నారా? అనే సందేహాలు వెలువెత్తుతున్నాయి. అయితే ఆయనపై కేసు నమోదయ్యే అవకాశం ఉంటుందని సమాచారం. విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి రానున్నట్లు తెలుస్తోంది. పూర్ణచంద్ర రిమాండ్ వెళ్లగానే ఆయన భార్య స్వప్న విడుదల చేసిన వీడియో రికార్డు పోలీసులకు సవాలుగా మారింది. తన భర్త అమాయకుడని, స్వేచ్ఛనే వేధింపులకు గురి చేసిందని స్వప్న వీడియోలో పేర్కొన్నారు. స్వేచ్ఛ సంబంధంతోనే తాను తన భర్తను వదిలేశాను. ఆమె బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడిందన్నారు. స్వేచ్ఛ కుమార్తె అరణ్య చేసిన ఆరోపణల్లో నిజం లేదని స్వప్న వెల్లడించారు. సొంత కూతురిలాగే చూసుకున్నాడు. తన భర్త చాలా అమాయకుడు, నిర్దోషి అని, తనను మానసికంగా హింసించిందని వీడియోలో పేర్కొన్నారు.

## రహ్మత్‌నగర్‌లో పర్యటించిన మేయర్



**యూసుఫ్‌గూడ, జూన్ 30, ప్రభాతవార్త :**

జూబ్లిహిల్స్ నియోజకవర్గం పరిధిలో రహ్మత్‌నగర్ పరిధిలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యటించారు. రహ్మత్‌నగర్ చౌరస్తా రోడ్డు విస్తరణ జరిగే ప్రాంతంతో పాటు కార్మిక నగర్ బ్రహ్మశంకర్ నగర్ టి అంజయ్యనగర్ బస్తీలలో కమ్యూనిటీ హాల్ పరిశీలించారు. ఎస్‌పిఆర్‌హిల్స్‌లోని మైదానంను కూడా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను త్వరగా పనులు ప్రారంభించేందుకు అధికారులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనీ అభివృద్దే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. ఈకార్యక్రమంలో షేర్ లింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ సహదేవ్, జిహెచ్ఎంసి సర్కిల్ 19 డిప్యూటి కమీషన్ జకియ సుల్తానా, రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సిఎన్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ ఎసిపి ప్రసిద్దతో పాటు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లివింగ్ హాస్టళ్లు మూసివేయాలి

**-మంత్రి శ్రీధర్‌బాబుకు విహెచ్ వినతి**



మంత్రి శ్రీధర్‌బాబుతో వి.హనుమంతరావు, అప్సర్ యూసుఫ్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, 30,ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కోలివింగ్ హాస్టల్స్‌ను మూసివేయాలని మాజీ ఎంపి వి.హనుమంతరావు కోరారు. ఈమేరకు సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా లివింగ్ హాస్టళ్లలో జరుగుతున్న అరాచకాలపై ఇరువురు చర్చించి తీసుకోవాల్సిన చర్యలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అప్సర్ యూసుఫ్ జాహి, టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వయోజనులకు నిరంతర విద్యను అందించేందుకు కృషి

**- బండ్లగూడ కమిషనర్ శరత్‌చంద్ర**



కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, జూన్ 30 ప్రభాతవార్త :** వివిధ కారణాలతో విద్యను అభ్యసించని 15.ఏళ్ల పైబడ్డ వయోజనులకు నిరంతర విద్యను అందిచేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని బండ్లగూడ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ కార్యాలయంలో గండిపేట మండలం లోని బండ్లగూడ,నార్సింగి,మణికొండ మూడు మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులతో కలిపి ఎంఇఓ విజయ్ కుమార్ "భారత్ సాక్షరతా" కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్ చంద్ర, ఎంఇఓ విజయ్ కుమార్‌లు మాట్లాడుతూ మెప్మా సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. 15.సంవత్సరాల పైబడ్డ నిరక్షరాస్యులను గుర్తించి జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు డిజిటల్ విద్య, జీవన నైపుణ్యములు, ఆర్థిక అక్షరాస్యత, వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్యలపై నిష్ణాతులైన వారితో విద్యాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్, సైదిరెడ్డి, సునీల్ కుమార్, మంగ్యా నాయక్, రాఘవేందర్, డిఎంసి యం.ఇందిర టిఎంసిలు శ్రీలత, స్వామి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి యూత్ నాయకులే వెన్నెముక : బండి రమేష్



ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 30, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి యువ నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడూ వెన్నుముకలా ఉంటారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో సోమవారం మూసాపేట్‌లోని పార్టీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయవకాశాల్లో యూత్ కాంగ్రెస్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి సిఎం సహాయ నిధి : మాజీ డిప్యూటీ మేయర్



లబ్ధిదారునికి చెక్కును అందజేస్తున్న ధనరాజ్ యాదవ్

**నిజాంపేట్, జూన్ 30, ప్రభాతవార్త**

ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం నిజాంపేట్‌లోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మంజూరు చేయించిన రూ. 43, 500 వేల రూపాయల విలువగల సీఎం సహాయనిధిని లబ్ధిదారుడు ఎన్. అనిల్ కుమార్‌కు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదన్నారు.

## రాష్ట్రంలో అధికారంలోకి రావాలి

### -బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును సన్మానిస్తున్న నేతలు

**సికింద్రాబాద్, జూన్ 30 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి నేతలు, కార్యకర్తలు విశేష కృషి చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన శాసనమండలి మాజీ సభ్యుడు రామచంద్రరావు నేతలకు సూచించారు. రామచంద్ర రావును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి ప్రసాద్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుక్క గణేష్ ముదిరాజ్‌లు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తెచ్చుకోవాలని, ఇందుకోసం ప్రజల మన్ననలు, విశ్వాసం పొందడం ఎంతో అవసరమన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి, హరి, వెంకటేష్ గౌడ్, పోచయ్యయాదవ్, సత్యనారాయణ, ఉపేందర్, దత్తు పాల్గొన్నారు.

## విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



**అత్తాపూర్ జూన్ 30 ప్రభాతవార్త :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న నాగమణి, డ్రైవర్ గా పనిచేస్తున్న కిష్టయ్యలు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ సిహెచ్. విద్యాసాగర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరు సుదీర్ఘకాలం చేసిన సేవలను కొనియాడారు. వీరిద్దరూ అంకితభావం, నిబద్ధతతో విశ్వవిద్యాలయానికి సేవలు అందించారన్నారు. కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ జాయింట్ రిజిస్ట్రార్ శివాజీ, విశ్వవిద్యాలయం అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, నాగమణి మరియు కిష్టయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కంటోన్మెంట్, జూన్ 30 ప్రభాతవార్త:**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తనయుడు ముకుల్ పుట్టిన రోజు సందర్భంగా న్యూ బోయిన్ పల్లి పెన్షన్ లైన్ లోని వాలీబాల్ గ్రౌండ్‌లో శ్రీగణేష్ ఫౌండేషన్ తరపున ఉచిత మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కంటి ఆపరేషన్ల కోసం లయన్స్ ఐ హాస్పిటల్ మారేడ్పల్లికి రెండు లక్షల రూపాయల విరాళం కూడా అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. లయన్స్ క్లబ్ మరియు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంపుకు పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఖరీదయిన వైద్యం చేయించుకోలేని వారి కోసం ఉచితంగా వైద్య సేవలు అందించడం కోసం ఈ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు, ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## దేవరకద్ర నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరిస్తున్న సిఎంకు ధన్యవాదాలు

**సైఫాబాద్, జూన్ 30 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజక అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ పొలిటికల్ జెఏసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం 16 సంవత్సరాల క్రితం ఏర్పడిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏలాంటి అభివృద్ధి చేయకుండా గాలికి వదిలివేసిందని ఆరోపించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధిలో పరుగులు పెడుతున్నద న్నారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తిస్వామి అలయం అభివృద్ధి కోసం 110 కోట్లు, యంగ్ ఇండియి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లు, దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రి, కొత్తకోటలో 50 పడకల ఆసుపత్రితోపాటు డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జరిగిందనా న్నరు. తాజాగా జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్



సమావేశంలో మాట్లాడుతున్న యుగంధర్‌గౌడ్

కోర్టు మంజూరు చేశారని, నియోజకవర్గ కేంద్రానికి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంతోపాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రాబోతున్నదని, సిఎం ప్రత్యేక చొరవతో ఎమ్మెల్యే కృషితో బ్రహ్మోస్ క్షిపణి తయార్ యూనిట్ కూడా దేవరకద్రకు రాబోతున్నదని, అలాగే ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కూడా రేవంత్‌రెడ్డిదేనన్నారు.

## రాజాసింగ్ రాజీనామా బూటకం...మీడియాలో ప్రచారం కోసమే రాజీనామా డ్రామా

### -బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్ గౌడ్

**గోషామహల్, జూన్30 ప్రభాతవార్త:**

గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి. రాజాసింగ్ మీడియాలో ప్రచారం కోసమే కొత్తగా రాజీనామా నాటకామనికి తెరలేపారని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునుకుంట్ల ఆనంద్ కుమార్‌గౌడ్ ఆరోపించారు. సోమవారం గౌలిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దమ్ము, ధైర్యం ఉంటే శాసనసభ్యులు టి. రాజాసింగ్ తన రాజీనామాను స్పీకర్ ఫార్మాట్లో రాజీనామా చేసిన పత్రాన్ని శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందచేయాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేయకుండా అనుచరులను అడ్డుకుని, బెదిరించడాన్ని నిరసిస్తూ బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నానంటూ బిజెపి ప్రస్తుత అధ్యక్షులు, కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డికి రాజీనామా పత్రాన్ని అందచేయడం, మీడియా ముందుకు రావడం చూస్తుంటేముందుకు రచ్చిన ప్రణాళిక అని, హిందుత్వం కోసం పోరాడుతున్నానని, తన కుటుంబానికి టెర్రరిస్టులతో ముప్పు ఉందని ఎన్నికల ముందు ప్రజలకు మాయ మాటలు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. గోసామహల్ నియోజకవర్గం ప్రజలు మూడు



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్ కుమార్ గౌడ్

సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే, నెల రోజుల్లో పట్టుమని పది రోజులు కూడా నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. సభలు, సమావేశాలు పేరిట ఎమ్మెల్యే టి. రాజాసింగ్ ఇతర రాష్ట్రాల్లో చేస్తున్న పర్యటనలు, విహార, వినోదయాత్రలను తలపిస్తున్నాయన్నారు. 2014లో ఎన్నికల సమయంలో మీ ఆస్తులు, ఎన్ని ప్రస్తుతంమీకున్న ఆస్తులు ఏన్నో శ్వేత పత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ నాయకులు ఆనంద్ కుమార్‌గౌడ్ డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రాజాసింగ్ ఇలాంటి చవక బారు రాజకీయ డ్రామాలు మానేయాలని హితవు పలికారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కంటోన్మెంట్, జూన్ 30 ప్రభాతవార్త:**

రెజిమెంటల్ బజార్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సోమవారం మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చిర్రబోయిన వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైష్ణవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సహాయ సహకారాలతో పేద విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్డి నాగేష్ యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, రవి, బొట్టు రాజు, రామ్మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు

**కంటోన్మెంట్, జూన్ 30 ప్రభాతవార్త:**

జిల్లా తొలి సీనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ (క్యోరుగి పూమ్సే) ఉత్సాహంగా నిర్వహించారు. విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు మెడ్చల్ మల్కాజిగిరి తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నుండి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, టెక్నికల్ చెర్మన్ పి. నరసింహ , ట్రెజరర్ మారుతి హాజరై, విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తైక్వాండో అభివృద్ధికి కోచ్‌లు, క్రీడాకారులు కృషి చేయాలంటూ ప్రోత్సహించారు. జనరల్ బాడీ సమావేశంలో, న్యూ మెడ్చల్ మల్కాజిగిరి తైక్వాండో స్పోర్ట్స్ అసోసియేషన్‌కు అధికారిక అనుబంధ పత్రం లభించింది.

## వాహనాల వేలంపై యజమానుల అభ్యంతరాలకు దరఖాస్తులు

**హైదరాబాద్, జూన్30, ప్రభాతవార్త:**

నగరవ్యాప్తంగా నిబంధనలను అతిక్రమించి పట్టుబడిన వివిధ రకాల వాహనాలను బహిరంగ వేలానికి ప్రతిపాదించినట్లు పోలీస్ కమిషనర్ కార్యాలయం సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత యజమానులకు ఏమైన అభ్యంతరాలుంటే ఆరునెలల వ్యవధిలో క్లెయిమ్ చేసుకునేందుకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరించారు. ఆయా కంపెనీలకు చెందిన వేలానికి ఉన్న 1783 వాహనాలు అంబర్‌పేటలోని పోలీస్‌గ్రౌండ్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని వెల్లడించారు.

## తెలంగాణ అగర్వాల్ సమాజ్ ఎన్నికల్లో ఎకె టీమ్ ఘన విజయం



ఎన్నికల్లో విజయం సాధించిన ఎకె టీమ్ అభ్యర్థులు

**సైఫాబాద్, జూన్ 30 ప్రభాతవార్త:** తెలంగాణ అగర్వాల్ సమాజ్‌కు సోమవారం నగరంలో ఒరా హోరీగా ఉత్కంఠ భరిత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. సమాజ్ హిట్ ప్యానల్ అభ్యర్థులను ఎకె టీమ్ అభ్యర్థులు చిత్తుగా ఓడించి ఘన విజయం సాధించారు. నూతన అధ్యక్షుడిగా అనిరుధ్‌గుప్తా, ఉపాధ్యక్షుడిగా రూపేష్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి వికాస్‌కుమార్ కేశన్, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ సీమాజైన్, కోశాధికారిగా అచల్‌గుప్తా ఎన్నికైనారని ఎన్నికల అధికారి డా. మోహన్‌గుప్తా ప్రకటించారు. ఈ సందర్భంగా అనిరుద్‌గుప్తా మాట్లాడుతూ అగ్రసేన్ మహారాజ్ ఆదర్శలు, సూత్రాలను అనుసరిస్తూ సామాజిక సంక్షేమ కార్యక్రమాలను దృఢ సంకల్పంతో నిర్వహిస్తామన్నారు. అగర్వాల్ సాంస్కృతిక వారసత్వం, దాతృత్వానికి మారోపేరైన నా అగర్వాల సమాజాన్ని బలోపేతం చేయడంతోపాటు సమాజంలో స్నేహ, సోదర భావాన్ని పెంపొదించడమే లక్ష్యంగా ధార్మిక, విద్య వ్యాప్తి, సామాజిక సమానత్వం కోసం తమ తెలంగాణ అగర్వాల్ సమాజ్ సేవలు అందిస్తుందన్నారు.

## 16 కోట్ల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి



జాతీయ నిరుద్యోగ జెఏసి చైర్మన్‌గా జక్కుల వంశీ కృష్ణకు నియామక పత్రం అందజేస్తున్న కోల జనార్ధన్, గుజ్జ కృష్ణ

**హైదరాబాద్, జూన్ 30 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 16 కోట్ల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని జాతీయ బీసీ జేఏసీ చైర్మన్ కోల జనార్దన్ డిమాండ్ చేశారు. ఉద్యోగఖాళీలను భర్తీ చేయడంలో కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం కాచిగూడలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా జాతీయ నిరుద్యోగ జేఏసీ చైర్మన్‌గా జక్కుల వంశీ కృష్ణను నియమిస్తూ ఆయన నియామకపు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా నిరుద్యోగులతో కలిసి ఢిల్లీ పార్లమెంట్ భవన్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా నిరుద్యోగ యువతను సమాయత్తం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, అంబాల నారాయణగౌడ్, ఉదయ్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలో ప్రజావాణికి సమస్యల వెల్లువ



కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మో ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న దృశ్యం.

**కుత్బుల్లాపూర్, జూన్30 ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలో ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తాయి. వర్షాకాలం ప్రారంభం కావడంతో సమస్యలపై జంట సర్కిళ్లలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కుత్బుల్లాపూర్ (సర్కిల్-25) పరిధిలో ఆరు దరఖాస్తులు నమోదుకాగా టౌన్‌ప్లానింగ్ విభాగం-1, ఇంజనీరింగ్ విభాగం-1, ఎలక్ట్రికల్ విభాగం-1, యుబిడి విభాగం-1, సానిటేషన్ విభాగానికి సంబందించి రెండు ఫిర్యాదులు నమోదయ్యాయి. సర్కిల్ ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మ అధ్యక్షతన జరిగిన ప్రజావాణిలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గాజులరామారం సర్కిల్(26)లో ఉపకమిషనర్ మల్లారెడ్డి అధ్యక్షతన ఫిర్యాదులు స్వీకరించగా మొత్తం 15ఫిర్యాదులు నమోదయ్యా యి. ఇందులో ఇంజనీరింగ్ విభాగానికి-9ఫిర్యాదులు, టౌన్‌ప్లానింగ్ విభాగానికి 4 ఫిర్యాదులు, సానిటేషన్ విభాగానికి, ఎలక్ట్రికల్ విభాగానికి ఒక్కొక్క ఫిర్యాదులు నమోదయ్యాయి.

### ఆటోడ్రైవర్‌ను బెదిరించిన ఇద్దరు యువకులు అరెస్ట్

**హైదరాబాద్, జూన్30, ప్రభాతవార్త:** జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించేందుకు ఓ ఆటోడ్రైవర్‌ను బెదిరించి బలవంతంగా డబ్బులు వసూలు చేసిన ఇద్దరు యువకులను కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ మారేడ్ పల్లి ప్రాంతానికి చెందిన పెద్ది రాఘవేంద్ర స్వామి అలియాస్ రాహుల్ (20)వృత్తిరీత్యా ఏసీ టెక్నీషియన్. నామాల గుండు ప్రాంతానికి చెందిన శశాంక్(19) వృత్తిరీత్యా సేల్స్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల27న అంబర్‌పేటలోని బాపునగర్ ప్రాంతానికి చెందిన బానోతు సేవల్ ఆటో డ్రైవర్‌ను ఐదు మంది వ్యక్తులు కలిసి జమ్మై ఉస్మానియా రైల్వే స్టేషన్ పట్టాలపైకి తీసుకెళ్లి బెదిరించారు. అతని వద్ద నుంచి రూ.3,000 రూపాయలు, ఖరీదైన సెల్ ఫోన్‌ను లాక్కున్నారు. దీంతో ఆటో డ్రైవర్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలతో నిందితులను గుర్తించి వారి నుంచి ఖరీదైన సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ కాంపిటీషన్ 2025 గోడప్రతులను జిల్లా విద్యాశాఖ అధికారిని ఆర్. రోహిని ఆవిష్కరించారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ఈ ఆవిష్కరణ సభనుద్దేసించి రోహిణి మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం ప్రతి విద్యార్థి పర్యావరణ నైపుణ్యాలను, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని సూచించారు. మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాలను వేరేచేయటం వంటి పద్ధతులు విద్యార్థులకు అలవాటు చేయాలని అన్నారు. ఎన్ఎస్‌పీసీ 2025 పోటీని హరిత్ దా వే ఆఫ్ లైఫ్ అనే నినాదంతో పర్యావరణ సంరక్షణ ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. జులై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయని, కేంద్ర విద్యా పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నామని, ఆగస్టు 30న ఫలితాలు విడుదల చేస్తామని అన్నారు. ఈ పోటీ ఐదు విభాగాల్లో ఉంటుందని, ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు, ఆరవ తరగతి నుంచి 8వ తరగతి వరకు, 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులకు, సాధారణ పౌరులకు ఈ పోటీలలో పాల్గొనటానికి ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలలో పాల్గొనాలని సూచించారు.



ఎన్ఎస్‌పీసీ 2025 గోడప్రతులను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఈకో మిత్ర అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందని, మొక్క నాటుతున్న లేదా నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీని అప్లోడ్ చేయటం తప్పనిసరి అన్నారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యాసంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి ధర్మేంద్రరావు మాట్లాడుతూ రేపటి నుంచి 52 రోజులు ప్రతిరోజూ ఒక పర్యావరణ పనిలో పాల్గొని, ఆ వివరాలు నలుగు వ్యాఖ్యలు వ్రాసి, ఒక ఫొటోతో పంపటానికి సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ఆఫీస్ సూపరింటెండెంట్ రాజేందర్, ప్రియదర్శిని ఎన్జీవో సుబ్బలక్ష్మి, సన్నిహిత ఎన్జీవో ఉషారాణి పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**కంటోన్మెంట్, జూన్ 30 ప్రభాతవార్త:** ఢిల్లీ పబ్లిక్ స్కూల్, త్రిముల్గిరి బ్రాంచ్‌ను నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు సందర్శించారు. సేఫ్ స్కూల్ ప్రాజెక్ట్ క్రింద ఎంపికైన పాఠశాలల్లో ఒకటి. సందర్శన సందర్భంగా విద్యార్థులు, ప్రిన్సిపాల్ మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి, రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ శాఖ చేపడుతున్న సుదీర్ఘ భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. సేఫ్ స్కూల్ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సమాజంలో ట్రాఫిక్ భద్రత అలవాట్లను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థుల నుండి ట్రాఫిక్ సేఫ్టీ వాలంటీర్లను ఎంపిక చేసి, వారిని తగిన శిక్షణతో ఆరు ప్రత్యేక స్క్వాడ్‌లుగా విభజించడం ఈ ప్రాజెక్ట్‌లో భాగం. ఆరు ఫంక్షనల్ స్క్వాడ్‌లు:వాక్ స్క్వాడ్ - పాదచారుల భద్రత, ఫుట్‌పాత్ వినియోగం, జెబ్రా క్రాసింగ్ పరిరక్షణపై అవగాహన. టూవీలర్ స్క్వాడ్ - హెల్మెట్ ధరించడం, మైనర్ డ్రైవింగ్ నివారణ, శాంతియుత నడకకు ప్రోత్సాహం. త్రీవీలర్ స్క్వాడ్ - ఆటోలలో ఓవర్‌లోడింగ్ నివారణ, డ్రైవర్ లైసెన్స్ పరిశీలన, భద్రతా ప్రమాణాల పాటింపు. ఫోర్‌వీలర్ స్క్వాడ్ - సీటుబెల్ట్ వినియోగం, కార్ పూలింగ్, ట్రాఫిక్ గందరగోళం నివారణ. బస్ స్క్వాడ్ - బస్సుల్లో క్యూలైన్ ప్రకారం ఎక్కడం, దిగడం, డ్రైవర్ ప్రవర్తనపై మేల్కొలిపే చర్యలు. అవగాహన స్క్వాడ్ - ట్రాఫిక్ కాంపెయిన్‌లు, బేసిక్ లైఫ్ సపోర్ట్, ట్రాఫిక్ లైట్ డిసిప్లిన్ శిక్షణ. స్క్వాడ్ నిర్మాణంతో పాటు, బాహ్య డ్రిల్స్, అంతర్గత శిక్షణలు, మరియు ప్రాథమిక ట్రాఫిక్ నియంత్రణ పాఠాలు విద్యార్థులకు అందించనున్నారు. స్కూల్ బస్సులు సరైన అనుమతులతో ఉండాలి, మహిళా అటెండెంట్ తప్పనిసరి, అధిక లోడ్ ఉండకూడదని ఎ.సి.పి. గారు స్పష్టంగా సూచించారు. డ్రోన్ పర్యవేక్షణ, సీసీ టీవీలు వంటి నిఘా చర్యలు కూడా పాఠశాలల చుట్టూ బలంగా అమలు చేయాలని అన్నారు.

## మద్యం తాగుతుండగా స్నేహితుల మధ్య గొడవ..

### -బీర్ బాటిల్ పగలగొట్టి రౌడీ షీటర్‌ను హత్య చేసిన నిందితులు..

**మూసాపేట్, జూన్ 30, ప్రభాతవార్త**

మద్యం తాగుతుండగా స్నేహితుల మధ్య గొడవ జరిగి, చివరకు బీర్ బాటిల్ పగలగొట్టి రౌడీ షీటర్‌ను అత్యంత దారుణంగా హత్య చేసినటువంటి ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మద్యం మత్తులో రౌడీ షీటర్ గొంతులో బీర్ బాటిల్స్‌తో పొడిచి బండ రాయితో మోది కిరాతకంగా హత్య చేశారు నిందితులు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ హత్యకు పాల్పడింది మృతుడి స్నేహితులేనని ప్రాథమికంగా నిర్ధారించారు. ముగ్గురు స్నేహితులు మద్యం సేవిస్తుండగా తలెత్తిన గొడవ ఒకరి ప్రాణాలు తీసే వరకు చేరింది. ఈ దారుణ ఘటన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండకు చెందిన సయ్యద్ తన స్నేహితులతో కలిసి ఓ బర్త్‌డే పార్టీకి హాజరయ్యారు. ఆ తర్వాత తిరిగి బోరబండకు వెళుతున్న సమయంలో సాజిత్ మున్నా అనే ఇద్దరు వ్యక్తులతో కలిసి వివేకానంద నగర్ కాలనీలో ఉన్నటువంటి ఒక నిర్మాణ ష్య ప్రదేశంలో మద్యం సేవించారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ముగ్గురు మధ్య గొడవ తలెత్తింది. దీంతో రెచ్చిపోయిన సయ్యద్ మొదట ఇద్దరి స్నేహితులపై దాడికి ప్రయత్నించినట్టు పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో సయ్యద్ తమపై దాడి చేసేందుకు ప్రయత్నించగా..



వివరాలు వెల్లడిస్తున్న ఏసిపి రవికిరణ్ రెడ్డి

మిగిలిన ఇద్దరు స్నేహితులు తమ చేతిలో ఉన్న బీర్ బాటిల్‌తో సయ్యద్‌పై దాడి చేసినట్టు తెలుస్తోంది. బీర్‌బాటిల్‌తో సయ్యద్ గొంతు కోసి, ఆ తర్వాత బండరాయితో తలపై మోది హత్య చేసినట్టు సమాచారం. ఈ ఘటన ఆదివారం రాత్రి 11:30 గంటల సమయంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. కాగా మృతుడు బోరబండకు చెందిన వాహిద్ పహిల్వాన్ కొడుకు సయ్యద్‌గా గుర్తించారు. అయితే సయ్యద్‌పై అల్లాపూర్‌లోని ఓ మర్డర్ కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు హత్యకు పాల్పడిన నిందితులు సాజిత్, మున్న ప్రస్తుతం పరారీలో ఉన్నారని వారి కోసం పోలీసులు గాలిస్తున్నట్టు తెలిపారు.

## మోడీ పాలనపై కరపత్రాలు పంపిణీ

**అత్తాపూర్ జూన్ 30 ప్రభాతవార్త :**



11 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని పలువరు బిజెపి నేతలు పేర్కొన్నారు. సోమవారం అత్తాపూర్ డివిజన్ పాండురంగ నగర్ లో డివిజన్ అధ్యక్షులు సుల్దే వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... మోడీ చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి వివరించాలన్నారు. 11 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశం ఎంతో పురోగతి సాధించిందని దేశ ప్రజలు మోడీ ఎంతో విశ్వవిస్తున్నారని అన్నారు. కేంద్ర పథకాలను పేద ప్రజలకు అందేలా బిజెపి నేతలు ఇంటింటికి తీరిగి వివరించాలన్నారు. ప్రపంచంలోనే ఆదర్శవంతమైన భారతదేశాన్ని మోడీ రూపుదిద్దరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ విజయ్ కుమార్ , రాజు ,వెంకట్ రెడ్డి ,శశికాంత్ శర్మ ,విమల్ శర్మ ,నరేష్ ,ముఖేష్ ,బిరాధర్ ,విజయ్ ,స్వామి ,విజయరావత్ ,ఉమాల , వెంకటేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా అంబేద్కర్ ప్రజాభవన్

**అత్తాపూర్ జూన్ 30 ప్రభాతవార్త :**



రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్‌గూడ ఎర్రబోడ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో విశాలమైన రీతిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరిట ప్రజా భవన్ నిర్మించాలని రాజకీయ పార్టీలు, పౌర సంఘాలు నిర్ణయించాయి. అంబేద్కర్ భవన్ ఎస్సీలతో పాటు పేదలకు అండగా, స్థానికులకు నీడగా ఉండే విధంగా రూపొందించాలని తీర్మానించాయి. శ్రీ సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శివాలయం పునర్నిర్మిత కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీ సప్తగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జరిగిన సమావేశంలో స్థానికంగా దాదాపు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పౌర సంఘాల ప్రతినిధులు పాల్గొని ఈ తీర్మానం చేశారు. ఎర్రబోడలో సర్వేనెంబర్ 7లో ఉన్న 33 గుంటల స్థలంలో విశాలంగా అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. గతంలో ఇక్కడ దళిత సంఘాల కోసం ప్రభుత్వం కొంత భూమిని కేటాయించింది. కొన్ని కారణాలవల్ల ఈ స్థలం చాలాకాలంగా ఉపయోగంలోకి రాలేదు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు , పౌర సంఘాలన్నీ ఏకతాటిపై కలిసి రావడంతో విశాల భవనం నిర్మాణంపై ఏకగ్రీవ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు, నారగూడెం మల్లారెడ్డి, మోండ్ర కొమురయ్య, , కల్లు గోపాల్, వనం నర్సింహా, సోమారం రవీందర్, సోమారం రాజ్ కుమార్, సాబాద విజయ్ కుమార్, పౌర సంఘాల ప్రతినిధులు గుమ్మకొండ పెంటారెడ్డి, మేడం మధుసూదన్ , పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, కోడిగంటి బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్యలో వనాలను తలపిస్తున్న వెంచర్



నిర్జన వనాన్ని తలపిస్తున్న వెంచర్ ప్రదేశం

**నందిగామ జూన్ 30 ప్రభాతవార్త:**నందిగామ మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీకి అనుకోని ఉన్న నంది వెంచర్ నిర్జన వనాన్ని తలపిస్తూవిషపురుగులు రాజ్యమేలుతూ ఇళ్లలోకి వస్తున్నా పట్టించుకొనే దిక్కేకరువైందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. చీకటి పడితే ఎప్పుడు ఏమిజరుగుతుందోతెలియని అయోమయో స్థితి నెలకొనడంతో అనుక్షణం భయంభయంగా గడుపుతున్నామని వాపోతున్నారు. ఇదిఇలాఉంటే కాలనీవాసులు పాచిన ఆహార పదార్థాలను ఖాళీ స్థలంలో పారవేయడంతో ఈగలకు, దోమలకుఅవాస యోగ్యంగామారింది. వర్షాకాలంలో సీజనల్‌వ్యాధుల బారిన పడకుండా సంబంధిత శాఖ అధికారులురోగాలుప్రభలకముందేచర్యలుతీసుకోవాలని మొరపెట్టుకున్నారు.

## స్మశాన వాటికకు దారేది..?



రంగాపూర్ మీదుగా కోడిచర్ల వెళ్లే రహదారి దుస్థితి

**నందిగామ జూన్ 30 ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ స్మశాన వాటికమీదుగా కోడిచర్ల వెళ్లే రహదారి దుస్థితి ఇది. గ్రామంలోని ఇళ్లనుండివిడుదలయ్యేవ్యర్థపు జలాలు తమభూముల్లోకి వస్తున్నా యని ఓ రైతుఏకంగా రహదారిపై మళ్లించడంతో వచ్చిపోయే రైతులు, ద్విచక్ర వాహనదారులు, బాటసారులు రోడ్డుపైవెళ్లాలంటే కుస్తీలుపడుతూ తంటాలు పడుతున్నారు. అధికారులుస్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామీణులు మొరపెట్టుకున్నారు.

## ఘర్షణలో వ్యక్తి మృతి

**దౌల్తాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:**

భూమిబాట విషయంలో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దౌల్తాబాద్ మండలంలోని బండివాడ తాండ గ్రామానికి చెందిన చౌహన్ బాబునాయక్ తండ్రి బద్రి నాయక్, తమ్ముడు చౌహన్ వెంకట్ నాయక్‌లకు మరియు హనుమానాయక్ తాండాకుయ చెందిన ధనావత్ విజయ్‌నాయక్, మాన్య నాయక్, వెంకట్ నాయక్, అజయ్ నాయక్, రవి నాయక్ లకు సోమవారంరోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో బూమి బాట విషయంలో గొడవ జరగగా గాయాలయ్యాయని ఇట్టి విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా గొడవలు జరుగుతూ ఉన్నాయని, ఇట్టి విషయంలో చౌహన్ బాబునాయక్ దౌల్తాబాద్ పిఎస్‌కు వెళ్లి వారిపై దరఖాస్తు ఇచ్చి చౌహన్ బాబునాయక్, చిన్న కొడుకు శ్రీరాములు ఒక బైకుపై, వెంకట్‌నాయక్ అతని కొడుకు శ్రీధర్ నాయక్ ఒక బైకుపు దౌల్తాబాద్ నుండి తండాకు వెళ్తుండగా మార్గమధ్యలో రాత్రి అంజాదా 10 గంటల సమయంలో హనుమానాయక్ తాండా దగ్గర వారిని ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో హనుమానాయక్ తాండాకు చెందిన కొంత మంది వ్యక్తులు కలిసి వారిపై కట్టెలతో, ఐరన్‌రాడ్‌తో దాడి చెయ్యగా చౌహన్ బాబునాయక్‌కు కుడి చేయి, కుడి భుజం దగ్గర, శ్రీరామ్ చాతిపై కుడిచేయిపై కందిన గాయాలు కాగా, చౌహన్ వెంకట్ నాయక్(37) తలకు బలమైన రక్తగాయం కావడంతో కుటుంబ సభ్యులు కొడంగల్ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తీసుకెళ్ళారని, అక్కడినుండి మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యలో మోయినాబాద్ దాటిన తర్వాత మధ్య రాత్రి అందాజా 1 గంటలకు వెంకట్ నాయక్ చనిపోయాడని, చౌహన్ బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మదర్ డైరీ సొసైటీ అధ్యక్షులుగా మహేందర్ రెడ్డి



**యాచారం, జూన్ 30, ప్రభాతవార్త :**

నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పద్దారుల పరస్పర సాయక సహకార సంఘం యాచారం మండలంలోని పాలవర్గం సభ్యులతో సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశ అనంతరం ఎన్నికల అధికారిగా రిటైర్డ్ టీచర్ గోపి రెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ నూతన అధ్యక్షులుగా 11వసారి ఏకగ్రీవంగా బందే మహేంద్రరెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సురిగిరి జంగయ్య, పలమోని నరసింహ ఎన్నికైనారు. అనంతరం నూతన అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పాడి రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులన్నిటిని సకాలం చెల్లించే విధంగా సొసైటీ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో పాల ఉత్పత్తులపై ధరల పెంపు కోసం సమిష్టిగా పాల ఉత్పత్తిదారులుఅందరూసొసైటీతోచర్చించి వినతి పత్రం అందించేందుకు ప్రణాళిక చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## ఆటోలో నుంచి పడి వ్యక్తి మృతి

**కొడంగల్ జూన్ 30ప్రభాతవార్త:**

ఆటలోనుంచి పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం కొడంగల్‌మండలంలోనిచిట్లపల్లిటోల్ ప్లాజా దగ్గర చోటుచేసుకుంది. స్దానికుల కథనం మేరకు.. మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన హజ్రత్‌అలీ(60) సోమవారం పని నిమిత్తం ఆటోలో కొడంగల్‌కు వెళ్తున్నాడు. ఆటోలో డ్రైవర్ పక్కనే కూర్చున్న అలీ స్పీడ్ బ్రేకర్ దగ్గర అదుపు తప్పి కిందపడ్డాడు. గాయపడ్డ అతడిని కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జూన్ 30, ప్రభాతవార్త:** వర్షాకాలపు నిర్వహణ పనులు, మరమ్మత్తు పనుల కారణంగా మంగళవారం కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఉండదని ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి కొండాపూర్ ఎజిఎల్ ఫీడర్ పరిధిలోని కొండాపూర్ వ్యవసాయమోటార్లకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కరెంట్ ఉండదని, 11 కెవి ఎన్‌టిపిసి ఫీడర్ పరిధిలోని పవర్‌గ్రిడ్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

# విద్యార్థులు భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### ఎన్ఆర్ఎస్‌సీ ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్

**మేడ్చల్, జూన్ 30. ప్రభాతవార్త** : విద్యార్థులు ప్రయోగాత్మక పరిశోధనలతో తమ సృజనాత్మకతను వెలికితీస్తూ భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎన్ఆర్ఎస్‌సీ ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. నేషనల్ స్పేస్ డే సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని పివి విద్యానికేతన్ పాఠశాలలో స్పేస్ ఆన్ వీల్స్‌పై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు పరిశోధనలపై దృష్టిసారించాలని సూచించారు. విద్యార్థుల శాస్త్రీయ విజ్ఞాన అభివృద్ధికి, సృజనాత్మకత పెంపునకు, భవిష్యత్తులో వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి తెలిపారు. శాస్త్ర సాంకేతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, దీంతో విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానం, ఇస్రో శాస్త్రీయ ప్రయోగాలపై ఆసక్తి పెంచి సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం విద్యకు నూతన దిశను ఇవ్వగలదని ఆయన వివరించారు.

మండల విద్యా అధికారి శంకరయ్య, పాఠశాల డైరెక్టర్ కె. రమేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ఎంఏ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి పి. గిరిబాబు, మండల కార్యదర్శి రాధాకృష్ణ, కేఐల్యాబ్స్ సీఈఓ కరింఇమ్రాన్, పాఠశాలడైరెక్టర్లునరసింహులు గౌడ్, భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్ఆర్ఎస్‌సీ ఇస్రోశాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్

## కమిషనర్‌కు బిఆర్ఎస్ నాయకుల సన్మానం



**ఘట్‌కేసర్, జూన్30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పంజాల రాజేశ్‌గౌడ్‌ను సోమవారం బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సన్మానించారు. మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చాంబర్‌లో నాయకులు కమిషనర్‌ను శాలువా కప్పి పూలమొక్కను అందజేశారు. మున్సిపల్ అభివృద్ధికి నూతన కమిషనర్ కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్లు సార శ్రీనివాస్‌గౌడ్, దొంకెన బిక్షపతిగౌడ్, డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, షేక్‌జహంగీర్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, నాయకులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, పల్లె విజయ్‌గౌడ్, అబ్దుల్‌అజీజ్, ఖలీల్‌అక్రమ్, బొంత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయణ ఇతిహాసాలను కళ్లకుకట్టిన తోలుబొమ్మలాట

**నాంపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, రాజబహద్దూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల సౌజన్యంతో భారతీయ లోక్‌కళా మండల్, ఉదయ్‌పూర్, రాజస్థాన్ సంయుక్త ఆధ్వర్యంలో డా. లాయక్ హుస్సేన్ రచించి దర్శకత్వం వహించిన రామాయణం, ఇతిహాసాన్ని అత్యంత పురాతన చాతుర్యం పొందిన భారతీయ తోలుబొమ్మలాట కళాప్రదర్శనతో విచ్చేసిన అశేష ప్రేక్షకులను తన్మయుల్నిచేసి ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసింది. రామాయంలోని లక్ష్మణుడు రావణాసురుడి సోదరి శూర్పణఖ ముక్కు చెవులు కోసివేత, బంగారుజింక ప్రహసనం, రావణుడు మారురూపంలో సీతాపహరణం, ఆంజనేయ సుగ్రీవులతో స్నేహం, ఆంజనేయుడి సహకారంతో సీతమ్మ జాడ తెలుపుకోవడం, రామ రావణ యుద్ధం, రావణ సంహారం ఇలా శ్రీరామ పట్టాభిషేకం వరకు జరిగిన సంఘటనల ప్రతీ ఘట్టాన్ని కళ్ళకుకట్టినట్లు అద్భుతంగా ప్రదర్శించి ప్రతీఒక్కరి ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి ప్రొఫెసర్ సుదర్శన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జె.అచ్యుతదేవి ముఖ్యఅతిథులుగా హాజరై కళాకారులను ఎంతగానో అభినందించి సన్మానించారు. బాలప్రవళిక, డి.హరితలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## రిటైల్ వ్యాపారులకు అండగా ఉంటా ఠాకూర్ జీవన్ సింగ్

**మెహదీపట్నం, జూన్30, ప్రభాతవార్త:** గుడిమల్కాపూర్ రిటైల్ వ్యాపారులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతానని బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ తెలిపారు. రిటైల్ వ్యాపారులు తమ సమస్యలను పరిష్కరించడంతోపాటు హోల్ సేల్ మార్కెట్ లో జరుగుతున్న చిల్లర వ్యాపారాలను అరికట్టాలని కోరుతూ సోమవారం రిటైల్ మార్కెట్ బంద్ ను కొనసాగించారు. ఈ సందర్భంగా ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ..గుడిమల్కాపూర్ హోల్ సేల్ మార్కెట్ లో ఉన్నటువంటి రిటైల్ వ్యాపారులు కోర్టు ఆదేశాల మేరకు పూల మార్కెట్ పక్కనే ఉన్నటువంటి రిటైల్ మార్కెట్ లో కి గత 8 సంవత్సరాల క్రితం రావడం జరిగిందని గుర్తు చేశారు. ఇక్కడికి వచ్చాక రిటైల్ వ్యాపారుల సమస్యలను పరిష్కరించడంలో మార్కెట్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. రిటైల్ వ్యాపారుల సమస్యలపై వ్యాపారులు పలుమార్లు మార్కెట్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. పది, పదిహేను, నెల రోజులంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది హేను రోజుల్లో రిటైల్ వ్యాపారుల సమస్యలు, హోల్ సేల్ మార్కెట్ లో చిల్లర వ్యాపారం అరికడతామని అధికారులు హామీ ఇవ్వడంతో బంద్ ను సడలిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన వెంట మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు మండలి జై రాజ్ వ్యాపారులు సాబేర్, గోవింద్, శ్రీకాంత్ లు ఉన్నారు.

## ఆలయంలో హుండీ లెక్కింపు

**యూసుఫ్‌గూడ, జూన్ 30, ప్రభాతవార్త :**

వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని జిటియస్ కాలనీలో శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం లెక్కించారు. మూడు నెలలకు గాను రూ.2,03,916లు ఆలయంలో అన్ని పండగలను ఘనంగా నిర్వహిస్తూ ఆలయ అర్చకులకు ఉద్యోగులకు ఆలయ ఈవోగా పదవి చేపట్టినప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి తగిన విధంగా కృషిచేయడం జరుగుతుందని డాక్టర్ గుమ్మడిదల సుధాకర్ పేర్కొన్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ డి మధుబాబు, సతీష్‌కుమార్ యాదవ్, రెనువేషన్ కమిటి సభ్యులు రామానంద కృష్ణ, రమేష్‌రెడ్డి, బివిఆర్ చౌదరి, శ్రీనువాస్, కాలె రవిందర్, శ్రీనువాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## శతకాలకే మకుటాయమానం శేషప్పకవి పద్యశతకాలు

**నాంపల్లి, జూన్30 ప్రభాతవార్త :** సమస్తేకాలాలకు వర్తించే తనదైన ప్రత్యేకశైలిలోఅద్భుతమైన పద్యాలతో తెలుగు శతకాలకే మకుటాయమానమైన శతకాలను అందించిన మహాకవి శేషప్పకవి అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. నేటి యువత పండితులకు, పామరులకు సులువుగా అర్థమయ్యేరీతిలో సామాజిక అంశాలు ప్రతిబింబించేలా పద్యాలు వ్రాసిన శేషప్పకవి స్ఫూర్తిగా అధ్యయనం చేయాలని సూచించారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సోమవారం రాత్రి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జుర్రు చెన్నయ్య సభాధ్యక్షతన జరిగిన శేషప్పకవి జీవితం-సాహిత్యం సదస్సు; వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవంకార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి. రమణాచారి, ప్రముఖ సాహితీవేత్త డా. సంగనభట్ల నర్సయ్య, కార్యక్రమ సమన్వయకర్త నిజాం కళాశాల తెలుగుశాఖ అధ్యాపకుడు డా. తిరునగరి శరత్‌చంద్ర తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి కార్యక్రమాలను ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ చరిత్ర పరిశోధకుడు, పండితుడు డా. సంగనభట్ల నరసయ్య శేషప్పకవి రచించిన శతకాలు, జీవితంలోపాటు ధర్మపురి నరసింహస్వామి క్షేత్రాన్ని గురించి అద్భుతంగా వివరించారు. శేషప్పకవి రచించిన నరహరి శతకం, నృకేసరి శతకం, నరసింహ శతకం పద్యాల సాహిత్య విశేషాలను సవివరపరిచారు. డా. చెన్నయ్య అధ్యక్షోపన్యాసంలో శేషప్పకవి శతకాలతోపాటు వాల్మీకి రామాయణశైలిలో ధర్మపురి రామాయణ యక్షగానాన్ని కూడా రచించారని గుర్తుచేశారు. చివరిగా వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులను ప్రదానం చేసి అభినందించారు.

## ఆర్యవైశ్య యువత సేవాదృక్పదంతో ముందడుగు

**కుత్బుల్లాపూర్, జూన్30ప్రభాతవార్త:**ఆర్యవైశ్యులు సేవాదృకదానికి మూరుపేరని నిరుపించే విధంగా కుత్బుల్లాపూర్‌ను నిలుపుతామని కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు నాంపల్లి విజయ్‌గుప్తా అన్నారు. నూతనంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులుగా ఎన్నికైన నాంపల్లి విజయ్‌గుప్తాను నియోజకవర్గ పరిధిలోని వివిధ సంఘాల నుండి వచ్చి సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార రంగాలకు మాత్రమే పరిమితమయ్యారని దీనిని సేవాదృక్పదంలోని మార్చడంద్వారా అర్హులైన నిరుపేదలకు సహయ, సహకారాలను అందించి గుర్తింపుతెస్తామన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీలేదని నిరుపించేదిశగా భవిషత్ కార్యాచరణ వుంటుందని నాంపల్లి విజయ్‌గుప్త అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వాస శ్రీనివాస్‌గుప్తా, చింతల్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జూలూరు విజయ్‌కుమార్‌గుప్తాలతోపాటు రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకత్వాల పిలుపుమేరకు సంఘ అభ్యన్నతి, సేవా నిరతి పెంపొందించేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు జూలూరు వీరేందర్‌గుప్తా, ఇల్లెందుల క్రిష్ణకుమార్, మహంకాళ ప్రభురాజ్‌గుప్తా పాల్గొని నాంపల్లి విజయ్‌ని శాలువాలు, పూల మాలలతో సత్కరించారు

## భారతీయ నృత్య కళలతో మానసిక వికాసం

**చిక్కడపల్లి, జూన్30, ప్రభాతవార్త:** తెలుగువారి సాంప్రదాయ కళలు ఆధ్యాత్మిక సౌరభాలతో అలరారుతూ సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్నాయని దూరదర్శన్ పూర్వ సంచాలకులు పాలకుర్తి మధుసూదన్ రావు పేర్కొన్నారు. సోమవారం శృంగేరి శంకర మఠం సౌజన్యంతో ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో సాంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం శంకర మఠం ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, నృత్య గురువు శ్రీమతి విశాఖ ప్రకాష్ శిష్యులు లితిక, వేదశ్రీ, శ్రీహిత, కార్తీక, భావజ్ఞ, హరిత, గీతిక ప్రదర్శించారు. గణపతి తాళం లలిత నక్షత్ర మాలిపుష్పాంజలి నట రాగం అన్నమాచార్య కృతిరామచంద్రుడు ఇతడు రఘువీరుడు పలు భరతనాట్య నృత్యాంశాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాలకుర్తి మధుసూదన్ రావు మాట్లాడుతూ తరాలు మారుతున్న సంధి కాలంలో, మన సాంప్రదాయ బద్ధమైన నృత్య కళలు పరంపరగా కొనసాగాల్సిన అవసరం చాలా ఉందని, తద్వారా మన సంస్కృతి వైభవోపేతంగా విరాజుల్లుతుందని, అందుకు కారకులైన గురువులు, తల్లిదండ్రులు అభినందనీయులని అన్నారు. సభా అధ్యక్షత వహించిన యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ చిన్నారులందరు చక్కని హావభావాలతో కార్యక్రమాన్ని నవరసభరితం చేశారని కొని ఆడారు. విశిష్ట అతిథి సంగీత గురువు రత్నమాల, పాలపర్తి సంధ్యారాణి, నృత్య గురువు విశాఖ ప్రకాష్ ప్రసంగించారు. బుర్ర మోహన్ కృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి సంస్థ కన్వీనర్ రఘుశ్రీ ఉన్నారు.

## అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

**కొంపల్లి, జూన్ 30, ప్రభాతవార్త**

అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. సోమవారం దూలపల్లీ గ్రామంలోని సర్వే నంబర్ 134,135 లలో అక్రమంగా నిర్మించిన షెడ్లను కొంపల్లి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతు అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే నిర్మాణాలు ప్రారంభించాల్సిందిగా సూచించారు. ఎవరైనా అనుమతులు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కూల్చివేయడంతోపాటు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయాలి

### ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి
### కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి

**పెద్దేముల్, జూన్ 30, ప్రభాతవార్త:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు. పరిగిఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టి,రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పనిచేసిన వాళ్ళకు పదవులు వాటంతటే అవే వస్తాయని

అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ళ భాధ్యత స్థానిక నాయకులపై ఉందని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పె బిఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించే భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. అందరు కలిసి మెలిసి

పనిచేస్తే అంతిమ విజయం మనదేనని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు వినోద్‌కుమార్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధారాసింగ్, మైనార్టీ కన్వీనర్ యండి. రియాజ్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోబారాణి, మండలపార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, మాజీ డిఎల్‌డిఐ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, డిపై నర్సిములు, ఉప్పరి మల్లేశం, సుమిత్ర రాథోడ్, మాజీ యంపిటిసి విద్యాసాగర్, కందనెల్లి కిరన్, కోహీర్ రవి, గాజీపూర్ లాల్‌రెడ్డి, బుద్దారం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టి.రామ్మోహన్‌రెడ్డి

## విద్యార్థులకు బహుమతులు అందజేత



**కడ్తాల్, జూన్30, ప్రభాత వార్త :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్నిపురస్కరించుకుని, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనవారోత్సవప్రచారంలో భాగంగా గత వారం కడ్తాల పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు కడ్తాల్ సర్కిల్ఇన్స్పెక్టర్ గంగాధర్ ప్రశంసపత్రాలుబహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలోఎస్సై లువరప్రసాద్, చంద్రశేఖర్, ఆయా పాఠశాలప్రధానోపాధ్యాయులుజంగయ్య, అరుణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**ధారూరు, జూన్ 30, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుమ్మరి పల్లి గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగారం గ్రామానికి చెందిన సాయి కృష్ణ గౌడ్ సోమవారం ఉదయం కుమ్మరి పల్లి తండా సమీపంలోని పొలంలో మేత మెపడానికి తీసుకెళ్లాడు. ఈక్రమంలో విద్యుత్ స్తంభం వద్ద కు మేత మేస్తూ విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే గేదె మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న రైతు సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించాడు. గేదె విలువ సుమారు50వేలువరకుఉంటుందని, ప్రభుత్వంతన సుఆర్థికంగా ఆదుకోవాలని రైతు సాయి కృష్ణ గౌడ్ కోరాడు.

## నిస్వార్థ సేవలతో చిరకాల గుర్తింపు



**ఆమనగల్లు, జూన్ 30, ప్రభాత వార్త:** అంకితభావంతో పనిచేసే ప్రతి ఉద్యోగి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతారని ఆమనగల్ మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్ అన్నారు. పదవి విరమణ ఉద్యోగానికి పరిమితం కావాలని, అనుభవం, సేవలు మాత్రం సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆయన సూచించారు. ఆమనగల్ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న వాటర్ లైన్‌మన్ ,సీనియర్ ఉద్యోగి మహమ్మద్ మోహిన్ పదవి విరమణ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో శంకర్ నాయక్ ప్రసంగించి మోహిన్ సేవలను కొనియాడారు. మూడు దశాబ్దాలుగా ప్రజలకు దాహార్తి తీర్చడానికి మోహిన్ చేసిన కృషి అమోఘమని అభినందించారు. ఉద్యోగ విరమణ తర్వాత ప్రజలకు సేవలదించే విధముగా ప్రతి ఉద్యోగి ఆలోచించాలని ఆయన సూచించారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బంది ఉద్యోగులు మోహిన్ ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ క్లినిక్ లపైటి ఎంసి టీమ్ రైడ్

**షాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** షాబాద్ లోని ప్రైవేట్ క్లినిక్ లపై తెలంగాణ వైద్య మండలి సభ్యులు ఆకస్మికంగా సోమవారం తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ల క్లినిక్ కేంద్రాలను తెలంగాణ వైద్యమండలి సభ్యులు తనిఖీలు నిర్వహించారు. రోగులకు వైద్యం చేస్తున్న డాక్టర్ల సమాచారం, ఏ రోగానికి ఏ మందులు ఇస్తున్నారు, రాస్తున్నారని ఆరా తీశారు. అర్హత లేకున్నా ఇంజక్షన్లు, సెలైన్లను రోగులకు క్లినిక్ కేంద్రాల నిర్వాహకులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. క్లినిక్ నిర్వాహకుల ఆధార్ కార్డు కాఫిని, రోగులకు వారు ఇస్తున్న ఇంజక్షన్లు మందుల శాంపిళ్లను టిఎంసి సభ్యులు తీసుకువెళ్లారు. ఆకస్మికంగా రైడ్ కావడంతో షాబాద్ లో ఆర్.ఎం.పి క్లినిక్ నిర్వాహకులు ఆందోళనకు గురయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**షాబాద్, జూన్30, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమై విద్య అందుతుందని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిర్మలాపూర్ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన దాత శ్రీరాంరెడ్డి విద్యార్థులకు నోటు పుస్తకాలను ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య ఆందుతుందని, ఇక్కడ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపెందుకు తల్లిదండ్రులు కృషిచేయాలన్నారు. గ్రామస్తులు సుభాష్ రెడ్డి, బందయ్య, నర్సింహులు, మల్లేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం ప్రత్యేక పూజలు

**రంగారెడ్డి అర్బన్ జూన్ 30 ప్రభాతవార్త** : రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం ఆర్కపల్లిలో వర్షం కోసం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో గత కొంతకాలంగా వర్షాలు రాకపోవడంతో వరణదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గ్రామ దేవతలు ముత్యాలమ్మ, పోతురాజు, కోటమైసమ్మ, బొడ్డురాయి, ఎల్లమ్మ, శివాలయం, ఆంజనేయలంలతో పాటు పలు ఆలయాలలో నీరు తో జలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులో బండపై వరద పాశం పోస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.